ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.11.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని రైతులకు రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి 2747.67 కోట్ల రూపాయల చెక్ ను అందజేశారు.
2. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరస్తూ వస్తున్నామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.
3. రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం నాణ్యతా, సరఫరాలపై ఎలాంటి రాజీలేదని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.
4. ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలుషిత ఆహారంపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ప్రభుత్వాధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు.

--------------------

**C M**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల జీవితాలను,

వ్యవసాయ ఉత్పత్తులను మెరుగు పరిచిన పథకాలు అమలు చేసిన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కుటుంబాల పంట రుణమాఫీకి మూడు లక్ష ల పై చిలుకు మంది రైతులకు 2 వేల 747.67 కోట్ల రూపాయల చెక్ ను రైతులకు అందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పలు అభివృద్ధి పనులను రైతు పండుగ సభావేదిక నుంచి వర్చువల్ గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. తమ ప్రభుత్వంపై రైతుల నమ్మకానికి ఈ కార్యక్రమం ఒక నిదర్శనమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమంలో తెలిపారు. గత ఏడాది నుంచి రైతులకు ప్రత్యక్షంగా లబ్ది చేకూర్చిన 2 లక్షల రుణమాఫీ, 7 వేల 625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధి, సన్నరకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ వంటి ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి వివరించారు.

**PN**

------------------------

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరస్తూ వస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలతోపాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సన్నబియ్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్

కు అదనంగా రూ.500 చెల్లిస్తున్నామన్నారు. ఈ సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు టీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు.

**PTC**

--------------------------

**SEETHAKKA**

రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం నాణ్యతా, సరఫరాలపై ఎలాంటి రాజీలేదని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మారు మూల ప్రాంతాల్లోని అంగన్వాడీలకు కూడా ప్రతి రోజు పాల సరఫరా జరగాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఈ విషయమై హైదరాబాద్ లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, అంగన్వాడీ కేంద్రాలకు పాలు, పప్పు వంటి వస్తువుల సరఫరా, నాణ్యత, ఆయా సంస్థల పనితీరును పరిశీలించారు. సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో అంతరాలను వెంటనే సరిచేయాలని, కేంద్రాలకు తగిన స్థాయిలో పాల సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**PN**

---------------------

**ఎస్ ఐటీ**

దేశ నిర్మాణంలో ఇంజనీరింగ్ విద్యార్థులు కీలక పాత్ర పోషిస్తారని, డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ వెల్లడించారు. ఈ రోజు హన్మకొండలోని ఎన్ఐటి వరంగల్ 22వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా  డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ హాజరయ్యారు. అంతకుముందు ఎన్ఐటి వరంగల్ స్నాతకోత్సవాన్ని ప్రారంభించిన ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ  స్నాతకోత్సవం అనేది

గ్రాడ్యుయేట్స్ తో పాటు వారి తల్లిదండ్రులు కనే కల అని పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 1875 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.

**PTC**

------------------------

**విద్యా కమీషన్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమీషన్ మెంబర్ విశ్వేశ్వరరావు ఈరోజు హన్మకొండ  జిల్లా కమలాపూర్ ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించారు. ప్రభుత్వ వసతి గృహాల అధ్యయనంలో భాగంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను, అధికారులను, వసతి గృహాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో పిల్లలకు శుభ్రంగాను, ఆహారం విషయంలోనూ, తాగునీరు, వంట వండేటప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**PTC**

--------------------

**TGPSC**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నూతన ఛైర్మన్ గా ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. డిసెంబర్ మూడో తేదిన ప్రస్తుత ఛైర్మన్ మహేందర్ రెడ్డి పదవీకాలం ముగుస్తుండటంతో, ప్రభుత్వం వెంకటేశంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. కాగా, ఆయన ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

**PN**

-----------------------

**ఆసిఫాబాద్ జిల్లా పులి దాడి**

కొమురంభీం ఆసిఫాబాదజ్ జిల్లాలోని నజ్రుల్ నగర్ ప్రాంతంలో నిన్న ఒక మహిళ వ్యవసాయ కూలీని పులి చంపిన ఘటన మరువక ముందే ఈ ఉదయం సిర్పూర్ టి మండల కేంద్రంలో దుబ్బగూడ గ్రామం సరిహద్దు చేనులలో పత్తి ఏరుతున్న రౌతు సురేష్ అనే వ్యవసాయ కూలీపై పులి అకస్మాత్తుగా దాడి చేసింది. దీంతో రైతు కూలికి గాయలయ్యాయి. తోటి రైతులు వెంటనే ఆయనను కాగజ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికత్స అందించారు. గాయపడిన రైతు ప్రమాదం నుండి బయటపడడ్డారని వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ జిల్లాకు తరలించారు. కాగా జిల్లాలో వరస దాడులతో భయబ్రాంతులకు గురి చేస్తున్న పెద్దపులి ఆనవాళ్లను గుర్తేంచేందుకు అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలను కూడా వాడుతున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ తెలిపారు. మరోవైపు పులి దాడి చేసిన తర్వాత తన దిశను మార్చుకొని మహారాష్ట్ర వైపు వెళ్ళినట్టు సిర్పూర్ రేంజ్ అధికారి ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. అయితే ప్రజలు మాత్రం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**PTC**

---------------------

**PRAVEEN**

బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందించే గురుకుల విద్యా సంస్థలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ప్రభుత్వాధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గత కొన్ని

వారాలుగా ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆహార కలుషితం విషయంలో పై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఆహార కలుషిత ఘటనలపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,. ఈ రోజు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేయాలని అనుకుంటున్నారని అందుకే విద్యాశాఖ మంత్రిని ఇప్పటివరకు నియమించలేదని ఆరోపించారు.

**SHANKAR**

----------------------------

**FOUNDATION**

ప్రజా విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్ లోని కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న 6 జంక్షన్లలో మల్టి లెవల్ ఫ్లై ఓవర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నారు.

**PN**

--------------------------

**వనపర్తి జిల్లా**

వనపర్తి జిల్లా ప్రజలకు న్యాయ విద్యా కళాశాల అందుబాటులోకిరావడం శుభపరిణామామని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్.డీ.ఎం లా కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై,జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి సువర్ణ భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.

**PTC**

-------------------

**WEATHER**

రానున్న మూడు రోజుల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. కాగా రాష్ట్రంలో రానున్న ఏడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాజ్ జిల్లాలో గత రాత్రి 10.7 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని ఆ శాఖ పేర్కొంది.

**PN**

----------------------

**TTD**

తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేదం ఈ రోజు నుంచి అమలులోకి తెచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం-టీటీడీ ప్రకటించింది. కొంతమంది రాజకీయ నాయకులు దర్శనం తర్వాత ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ విమర్శలు, ప్రసంగాలు చేయడం పరిపాటిగా మారిందని, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. నిబంధనలు పాటించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

**MID-DAY**

---------------------------

**CAREMONY**

హైదరాబాద్ దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో ఈరోజు అద్భుతమైన కమాండెంట్స్ బ్యానర్ ప్రెసెంటేషన్ ఉత్సవం జరిగింది. శారీరక సంబంధిత కార్యక్రమాలతో సహా క్రీడలు ,చర్చలు, క్విజ్, సంస్కృతి కార్యక్రమాలు ,క్రాస్ కంట్రీ రన్స్, ఫీల్డ్ క్యాంపులు, డ్రిల్స్, అకాడమిక్స్ వంటి కార్యక్రమాల ముగింపు గుర్తుగా కమాండెంట్ బ్యానర్ ప్రెసెంటేషన్ ఉత్సవం జరిగింది. ఉత్సవంలో ముఖ్యంగా ఇంటర్ స్క్వాడ్రాన్ డ్రిల్ కాంపిటీషన్ చూపరులను ఆకట్టుకుంది.

**PN**

---------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 30th NOVEMBER 2024**
**SDP:BSR (Released at 16:00 ) PAGE NO: 01**

**SEETHAKKA :**

State Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka reaffirmed the government's dedication to creating a nutritious and healthy Telangana and urged all stakeholders to align with this goal. During a review meeting at the Secretariat today with department officials and Vijaya Dairy representatives, the Minister has directed officials to ensure uninterrupted and timely milk supply to Anganwadi centres, particularly in remote areas, under the Arogya Lakshmi Scheme. She emphasized the need for prompt action to address gaps in milk supply, according to an official statement. The Arogya Lakshmi Scheme provides 200 ml of milk daily to pregnant and lactating women via Anganwadi centres, with Vijaya Dairy supplying tetra packs. The Minister expressed dissatisfaction with delays in supply to some centres and questioned

Vijaya Dairy's capacity to meet demand. She warned that the government would consider alternative suppliers if the issue persists within three months. 13

PN

**CEREMONY :**

A magnificent 'Commandant's Banner Presentation' Ceremony was held today at Tejas Parade Ground, Air Force Academy (AFA), Dundigal. The award of Commandant's Banner symbolises overall excellence and marks the conclusion of fiercely contested series of events, ranging from physical activities, sports, debate, quizzes, cultural events, cross-country runs, field camps, drill competition and academics. The event was marked by the prestigious Inter-Squadron Drill Competition. The Flight Cadets and Under Trainee Flying Officers (UTFOs) in impeccable uniforms, captivated distinguished audience. During this prestigious event, Aquino Squadron was declared the Champion Squadron for the Autumn Term 2024. Academy Commandant Air Marshal S Shrinivas, in his address to the Flight Cadets and UTFOs, the Commandant lauded their competitive streak, teamwork, leadership, camaraderie, zeal and sporting spirit. He underscored the vital importance of physical fitness and mental resilience in a military career. The Commandant also congratulated the instructors for their pivotal role in transforming greenhorns into confident and competent cadets. 15 T:28 PN

**W E A T H E R**

Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next three days. The Meteorological Centre in its daily weather report said that light to moderate rain or thundershowers is likely to occur at isolated places in the State during the next seven days. The lowest minimum temperature of 10.7 degrees Celsius was recorded at Adilabad yesterday night, the report added.

05 P N

**PRAVEEN:**

Senior BRS leader and former bureaucrat RS Praveen alleged that the Chief Minister, in a systematic way, was destroying the Gurukul schools to deny weaker section students quality education and deprive them good future. He condemned the allegation of Forest Minister Konda Surekha that he was behind the series of food poisoning taking place in government schools and residential schools in the last few weeks. He demanded the government to order a CBI probe into the food poisoning incidents. Addressing a press conference at Telangana Bhavan in Hyderabad today Praveen alleged that Revanth Reddy wants to destroy education system in the State and hence not appointed education minister. 09 SHANKAR

**C M:**

Chief Minister Revanth Reddy celebrated first anniversary of his government's initiatives to support farming community with a grand festival in Mahabubnagar town today. The event marked a year of transformative policies aimed at improving the lives of farmers and boosting agricultural productivity across the state. In a tweet commemorating the occasion, the Chief Minister reflected on the significance of farmers' trust in his government. Highlighting the initiatives undertaken over the past year, Chief Minister listed out a series of measures that have directly benefited the farming community which include 2 lakh rupees simultaneous loan waiver, 7,625 crore rupees Rythu Bharosa fund, 500 rupees per quintal bonus for fine grain among others. 09 PN

**T G P S C:**

Senior IAS officer Burra Venkatesham will be the new Telangana Public Service Commission (TGPSC) chairman. The incumbent Mahender Reddy is set to retire on Monday as he completes 62 years. Reddy took charge of the post in January of this year after an overhaul of the commission. The commission has recently invited applications for the chairman post. Venkatesham is likely to take charge on the same day. On appointment Burra Venkatesham will submit his

resignation seeking voluntary retirement from the All India Services. Currently, he is the Principal Secretary of Education and also holds the full Additional Charge as Principal Secretary to Governor Jishnu Dev Verma. 09 PN

**T T D :**

The ban on political and hate speeches on Tirumala before media to protect the sanctity and spiritual peace of Tirumala comes into effect today. The Tirumala temple management said that the order was issued after instances of individuals, including political leaders, making statements in front of the temple, disrupting its divine atmosphere. TTD appeals to everyone to cooperate with its decision. The authorities have also warned of legal action against violators and urged the public to cooperate with the directive. 06 MID-DAY

T & U: 78

**FOUNDATION :**

The foundation stone for the multilevel flyovers at six junctions around KBR Park in Hyderabad would be laid by Telangana Chief Minister A. Revanth Reddy on December 3, as part of the 'Praja Palana - Praja Vijayotsavalu'. The celebrations would be held from December 1-9 to mark one year of Congress government in the State. The State government in October gave administrative sanction to construction of flyovers and underpasses around the park. The Chief Minister, who also holds the Municipal Administration and Urban Development (MA&UD) portfolio, will lay the foundation stones for some more major works and inaugurate infrastructure projects in the city on the day. 09 {97} PN

**HEAD LINES**

01.State Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka reaffirms the government's dedication in creating a nutritious and healthy Telangana.
02.Senior BRS leader and former bureaucrat RS Praveen alleges Chief Minister, in a systematic way, destroying Gurukul schools to deny weaker section students quality education.
03.Senior IAS officer Burra Venkatesham will be the new Telangana Public Service Commission (TGPSC) chairman.
04.All India Majlis–e–Ittehadul Muslimeen, president and Hyderabad MP, Asaduddin Owaisi urged people to participate in the on-going 'caste census' being taken up in the State.

**O R D E R**

| | | | | | |
|---|---|---|---|---|---|
| SEETAKKA | → | PRAVEEN | → | T G P S C | → |
| C M | → | GOVT SNAKE BITE | → | ////BREAK//// | → |
| FOUNDATION | → | S S C | → | M I M | → |
| CEREMONY | → | WEATHER | → | T T D | → |

AOI(IFANY)